# లేవీయ కాండము 19వ అధ్యాయము

## వివిధ రకములైన నిబంధనలు

1 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను – ఇశ్రాయేలీయుల సర్వసమాజముతో ఇట్లు చెప్పుము. 2 మీరు
పరిశుద్ధులై యుండవలెను. మీ దేవుడనైన యెహోవానగు నేను పరిశుద్ధుడనై యున్నాను. 3 మీలో ప్రతివాడును తన తల్లికి తన
తండ్రికి భయపడవలెను. నేను నియమించిన విశ్రాంతిదినములను ఆచరింపవలెను; నేను మీ దేవుడనైన యెహోవాను. 4 మీరు వ్యర్థ
మైన దేవతలతట్టు తిరుగకూడదు. మీరు పోతవిగ్రహములను చేసికొనకూడదు. నేను మీదేవుడనైన యెహోవాను. 5 మీరు యెహోవాకు
సమాధానబలి అర్పించునప్పుడు అది అంగీకరింపబడునట్లుగా అర్పింపవలెను. 6 మీరు బలినర్పించునాడైనను మరునాడైనను దాని
తినవలెను. మూడవ నాటివరకు మిగిలియున్న దానిని అగ్నితో కాల్చివేయవలెను. 7 మూడవనాడు దానిలో కొంచెమైనను తినిన యెడల
అది హేయమగును; అది అంగీకరింపబడదు. 8 దానిని తినువాడు తన దోషశిక్షను భరించును. వాడు యెహోవాకు పరిశుద్ధమైన
దానిని అపవిత్రపరచెను. వాడు ప్రజలలోనుండి కొట్టి వేయబడును. మీరు మీ భూమి పంటను కోయునప్పుడు నీ పొలము యొక్క
ఓరలను పూర్తిగా కోయకూడదు; నీ కోతలో పరిగెను ఏరుకొన కూడదు; నీ ఫలవృక్షముల తోట పరిగెనుకూర్చుకొనకూడదు; 10 నీ ఫల
వృక్షముల తోటలో రాలిన పండ్లను ఏరుకొనకూడదు, బీదలకును పరదేశులకును వాటిని విడిచిపెట్టవలెను; 11 నేను మీ దేవుడనైన
యెహోవాను మీరు దొంగిలింపకూడదు, బొంకకూడదు, ఒకనితో ఒకడు అబద్ధమాడకూడదు; 12 నా నామమును బట్టి అబద్ధ
ప్రమాణము చేయకూడదు; నీ దేవుని నామమును అపవిత్రపరచకూడదు; నేను యెహోవాను. 13 నీ పొరుగువాని హింసింప కూడదు,
వాని దోచుకొనకూడదు, కూలివాని కూలి మరునాటి వరకు నీయొద్ద ఉంచుకొనకూడదు; 14 చెవిటివాని తిట్టకూడదు, గ్రుడ్డివాని
యెదుట అడ్డము వేయకూడదు; నీ దేవునికి భయపడవలెను, నేను యెహోవాను. 15 అన్యాయపు తీర్పు తీర్చకూడదు, బీదవాడని పక్ష
పాతము చేయకూడదు, గొప్పవాడని అభిమానము చూపకూడదు; న్యాయమునుబట్టి నీ పొరుగువానికి తీర్పు తీర్చవలెను. 6 నీప్రజలలో
కొండెములాడుచు ఇంటింటికి తిరుగకూడదు,నీ సహోదరునికి ప్రాణహాని చేయ చూడకూడదు,నేను యెహోవాను. 17 నీ హృదయములో
నీ సహోదరుని మీద పగపట్టకూడదు, నీ పొరుగువాని పాపము నీ మీదికి రాకుండునట్లు నీవు తప్పక వానిని గద్దింపవలెను. 18 కీడుకు
ప్రతికీడు చేయకూడదు, నీ ప్రజలమీద కోపముంచుకొనక నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెను, నేను యెహోవాను. 19 మీరు
నా కట్టడలను ఆచరింపవలెను; నీ జంతువులను ఇతర జాతిజంతువులను కలియనీయకూడదు; నీ పొలములో వేరు వేరు జాతుల
విత్తనములు చల్లకూడదు; బొచ్చును నారయు కలిసినబట్ట వేసికొనకూడదు. 20 ఒకనికి ప్రధానము చేయబడిన దాసి, వెలయిచ్చి
విమోచింప బడకుండగానేమి ఊరక విడిపింపబడకుండగానేమి ఒకడు దానితో శయనించి వీర్యస్ఖలనము చేసిన యెడల వారిని శిక్షింప
వలెను. అది విడిపింపబడలేదు గనుక వారికి మరణశిక్ష విధింపకూడదు. 21 అతడు అపరాధ పరిహారార్థబలిని, అనగా అపరాధ
పరిహారార్థబలియగు పొట్టేలును ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమునకు యెహోవా సన్నిధికి తీసికొనిరావలెను. 22 అప్పుడు
యాజకుడు అతడు చేసిన పాపమును బట్టి పాపపరిహారార్థబలియగు పొట్టేలువలన యెహోవా సన్నిధిని అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము
చేయవలెను. దీనివలన అతడు చేసిన పాపము విషయమై అతనికి క్షమాపణ కలుగును. 23 మీరు ఆ దేశమునకు వచ్చి ఆహారమునకై
నానావిధములైన చెట్లను నాటినప్పుడు వాటి పండ్లను అపవిత్రముగా ఎంచవలెను. వాటి కాపు మీకు ఎక్కువగా ఉండునట్లు అవి
మూడు సంవత్సరములవరకు మీకు అపవిత్రముగా ఉండవలెను, వాటిని తినకూడదు. 24 నాలుగవ సంవత్సరమున వాటి ఫలము
లన్నియు యెహోవాకు ప్రతిష్ఠితమైన స్తుతియాగద్రవ్యములగును; అయిదవ సంవత్సరమున వాటి ఫలములను తినవచ్చును; 25 నేను
మీ దేవుడనైన యెహోవాను. 26 రక్తము కూడినదేదియు తినకూడదు, శకునములు చూడకూడదు, మంత్రయోగములు చేయకూడదు,
27 మీ నుదుటి వెండ్రుకలను గుండ్రముగా కత్తిరింపకూడదు, నీ గడ్డపు ప్రక్కలను గొరకకూడదు, 28 చచ్చినవారికొరకు మీ
దేహమును చీరుకొనకూడదు, పచ్చబొట్లు మీ దేహమునకు పొడుచుకొనకూడదు; నేను మీ దేవుడనైన యెహోవాను. 29 మీ దేశము
వ్యభిచరింపకయు దుష్కామ ప్రవర్తనతో నిండకయుఉండునట్లు నీ కుమార్తె వ్యభిచారిణియగుటకై ఆమెను వేశ్యగా చేయకూడదు30 నేను
నియమించిన విశ్రాంతి దినములను మీరు ఆచరింపవలెను నా పరిశుద్ధస్థలమను మన్నింపవలెను; నేను యెహోవాను. 31 కర్ణపిశాచి
గలవారి దగ్గరకు పోకూడదు, సోదెగాండ్రను వెదకి వారివలన అపవిత్రత కలుగజేసికొనకూడదు; నేను మీ దేవుడనైన యెహోవాను.
32 తల నెరసినవానియెదుట లేచి ముసలివాని ముఖమును ఘనపరచి నీ దేవునికి భయపడవలెను; నేను యెహోవాను. 33 మీ
దేశమందు పరదేశి నీ మధ్య నివసించునప్పుడు వానిని బాధింపకూడదు, 34 మీ మధ్య నివసించు పరదేశిని మీలో పుట్టినవానివలె
ఎంచవలెను, నిన్నువలె వానిని ప్రేమింపవలెను, ఐగుప్తుదేశములో మీరు పరదేశులై యుంటిరి; నేను మీ దేవుడనైన యెహోవాను.
35 తీర్పు తీర్చునప్పుడు కొలతలోగాని తూనికెలోగాని పరిమాణములో గాని మీరు అన్యాయము చేయకూడదు. 36 న్యాయమైన

త్రాసులు న్యాయమైన గుండ్లు న్యాయమైన తూము న్యాయమైనపడి మీకుండవలెను; నేను ఐగుప్తుదేశములో నుండి మిమ్మును రప్పించిన
మీ దేవుడనైన యెహోవాను. 37 కాగా మీరు నా కట్టడలన్నిటిని నా విధులన్నిటిని అనుసరించి నడుచుకొనవలెను; నేను యెహోవాను.

**Leviticus 19 :*laws*** 19:1 And the LORD spake unto Moses, saying, 19:2 Speak unto all the congregation of the
children of Israel, and say unto them, Ye shall be holy: for I the LORD your God *am* holy. 19:3 Ye shall fear every man his
mother, and his father, and keep my sabbaths: I *am* the LORD your God. 19:4 Turn ye not unto idols, nor make to yourselves
molten gods: I *am* the LORD your God. 19:5 And if ye offer a sacrifice of peace offerings unto the LORD, ye shall offer it at
your own will. 19:6 It shall be eaten the same day ye offer it, and on the morrow: and if ought remain until the third day, it shall
be burnt in the fire. 19:7 And if it be eaten at all on the third day, it *is* abominable; it shall not be accepted. 19:8 Therefore *every*
*one* that eateth it shall bear his iniquity, because he hath profaned the hallowed thing of the LORD: and that soul shall be cut off
from among his people. 19:9 And when ye reap the harvest of your land, thou shalt not wholly reap the corners of thy field,
neither shalt thou gather the gleanings of thy harvest. 19:10 And thou shalt not glean thy vineyard, neither shalt thou gather *every*
grape of thy vineyard; thou shalt leave them for the poor and stranger: I *am* the LORD your God. 19:11 Ye shall not steal, neither
deal falsely, neither lie one to another. 19:12 And ye shall not swear by my name falsely, neither shalt thou profane the name of
thy God: I *am* the LORD. 19:13 Thou shalt not defraud thy neighbour, neither rob *him:* the wages of him that is hired shall not
abide with thee all night until the morning. 19:14 Thou shalt not curse the deaf, nor put a stumblingblock before the blind, but
shalt fear thy God: I *am* the LORD. 19:15 Ye shall do no unrighteousness in judgment: thou shalt not respect the person of the
poor, nor honour the person of the mighty: *but* in righteousness shalt thou judge thy neighbour. 19:16 Thou shalt not go up and
down *as* a talebearer among thy people: neither shalt thou stand against the blood of thy neighbour: I *am* the LORD. 19:17 Thou
shalt not hate thy brother in thine heart: thou shalt in any wise rebuke thy neighbour, and not suffer sin upon him. 19:18 Thou
shalt not avenge, nor bear any grudge against the children of thy people, but thou shalt love thy neighbour as thyself: I *am* the
LORD. 19:19 Ye shall keep my statutes. Thou shalt not let thy cattle gender with a diverse kind: thou shalt not sow thy field with
mingled seed: neither shall a garment mingled of linen and woollen come upon thee. 19:20 And whosoever lieth carnally with a
woman, that *is* a bondmaid, betrothed to an husband, and not at all redeemed, nor freedom given her; she shall be scourged; they
shall not be put to death, because she was not free. 19:21 And he shall bring his trespass offering unto the LORD, unto the door
of the tabernacle of the congregation, *even* a ram for a trespass offering. 19:22 And the priest shall make an atonement for him
with the ram of the trespass offering before the LORD for his sin which he hath done: and the sin which he hath done shall be
forgiven him. 19:23 And when ye shall come into the land, and shall have planted all manner of trees for food, then ye shall
count the fruit thereof as uncircumcised: three years shall it be as uncircumcised unto you: it shall not be eaten of. 19:24 But in
the fourth year all the fruit thereof shall be holy to praise the LORD *withal.* 19:25 And in the fifth year shall ye eat of the fruit
thereof, that it may yield unto you the increase thereof: I *am* the LORD your God. 19:26 Ye shall not eat *any thing* with the
blood: neither shall ye use enchantment, nor observe times. 19:27 Ye shall not round the corners of your heads, neither shalt thou
mar the corners of thy beard. 19:28 Ye shall not make any cuttings in your flesh for the dead, nor print any marks upon you: I *am*
the LORD. 19:29 Do not prostitute thy daughter, to cause her to be a whore; lest the land fall to whoredom, and the land become
full of wickedness. 19:30 Ye shall keep my sabbaths, and reverence my sanctuary: I *am* the LORD. 19:31 Regard not them that
have familiar spirits, neither seek after wizards, to be defiled by them: I *am* the LORD your God. 19:32 Thou shalt rise up before
the hoary head, and honour the face of the old man, and fear thy God: I *am* the LORD. 19:33 And if a stranger sojourn with thee
in your land, ye shall not vex him. 19:34 *But* the stranger that dwelleth with you shall be unto you as one born among you, and
thou shalt love him as thyself; for ye were strangers in the land of Egypt: I *am* the LORD your God. 19:35 Ye shall do no
unrighteousness in judgment, in meteyard, in weight, or in measure. 19:36 Just balances, just weights, a just ephah, and a just hin,
shall ye have: I *am* the LORD your God, which brought you out of the land of Egypt. 19:37 Therefore shall ye observe all my
statutes, and all my judgments, and do them: I *am* the LORD.